# చరిత్రలో నిలిచిపోయేలా గులాబీ సభ

అంబర్ పేట డివిజన్ బీఆర్ఎస్ సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

- భవిష్యత్తు అంతా మనదే..
- రెట్టింపు మద్దతుతో మళ్లీ అధికారంలోకి వస్తాం
- సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, ఏప్రిల్ 17: ఈ నెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలి వచ్చేందుకు పార్టీ శ్రేణులు సంసిద్ధులు కావాలని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పిలుపునిచ్చారు. అంబర్ పేట గులాబీ దండు బలమెంతో చూపుతూ దారులన్ని ఎల్కతుర్తి వైపే సాగాలని ఆయన సూచించారు. గురువారం అంబర్ పేట డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్ అధ్యక్షతన చెన్నారెడ్డి నగర్ ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్లో బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్‌తో కలసి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు.. బీఆర్ఎస్ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎల్కతుర్తి రజతోత్సవ సభ వైపు యావత్ దేశం ఎదురు చూస్తోందని అన్నారు. మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి సర్కార్‌పై ప్రజలకు నమ్మకం పోయిందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగించిన అనేక పథకాలు తమకు అందడం లేదని ప్రజలు ఆందోళన చెందు తున్నారని తెలిపారు. కల్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్, రైతుబంధు అందడం లేదని, తాగునీరు, సాగునీరు, విద్యుత్ సరఫరా కావడం లేదని, ఇవన్నీ ప్రజల మనసుల్లో మెదులుతున్నాయని తెలిపారు. కేసీఆర్ నాయకత్వాన్ని సబండవర్గాలు కోరుకుంటున్నాయని ఆయన చెప్పారు. రాష్ట్రంలో జరుగుతున్న పరి ణామా లను చూసి మళ్లీ కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రం తెచ్చిన నేతగా, 10 ఏండ్లు అభివృద్ధి చేసిన నాయకుడిగా కేసీఆర్ మాటలు వినేందుకు ప్రజలు ఆసక్తిగా ఉన్నారని అన్నారు. పదేండ్ల అనతి కాలంలోనే తెలంగాణలో అద్భుతమైన ప్రగతిని సాధించుకున్నామని ఆయన గుర్తు చేశారు. గతంలో కంటే రెట్టింపు మద్దతుతో అధికారం వచ్చే రోజు త్వరలోనే వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బహిరంగ సభను విజయవంతం చేసేందుకు అంబర్ పేట నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా రావాల న్నారు. అందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయండి

బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను పార్టీ నాయకులు కార్యకర్తలు విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ అన్నారు. గురువారం కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు కే శేఖర్ రెడ్డి, కోడూరు శ్రీధర్ సాగర్, సురేందర్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, అంబటి శ్రీనివాసులు ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

– మెహిదీపట్నం, ఏప్రిల్ 17

## చదువులకు పెద్దపీట వేయాలి

బార్‌అసోసియేషన్ వార్షిక వేడుకలో మాట్లాడుతున్న జస్టిస్ నాగేష్ భీమపాక

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, ఏప్రిల్ 17 : చదువుకు పెద్దపీట వేయాలని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి నగేష్ భీమపాక స్పష్టం చేశారు. చదువుకొన్న ప్రతివ్యక్తి జీవితం బాగుపడుతుందని, జూనియర్ న్యాయవాదులకు చేయూత నందించేందుకు బార్ అసోసియేషన్ కృషి చేయాలన్నారు. నాంపల్లి కోర్టుల బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఆహ్వాన కార్యక్రమాన్ని శుక్రవారం క్రిమినల్ కోర్టుల ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగేష్ భీమపాక హాజరై మాట్లాడుతూ.. బార్ అసోసియేషన్ కమిటీ ఏడాది కాలం పాటు పూర్తిచేసుకుని, బార్ అభివృద్ధికి విశేషంగా సేవచేసిన అధ్యక్షుడు రాజ్యవర్ధన్‌రెడ్డితోపాటు సభ్యులను ఆయన అభినందించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సభ్యులు సైతం న్యాయవాదుల సమస్యలపై చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా మహిళా న్యాయవాదులకు ప్రత్యేక అవకాశాల్ని కల్పించేందుకు చొరవ తీసుకోవాలన్నారు. కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు రవికిశోర్‌తోపాటు ప్రధాన కార్యదర్శి ఎన్వీ.రమణగౌడ్, సభ్యులను పుష్పగుచ్ఛాలతో జస్టిస్ శాలువాలతో సన్మానించి మెమొంటోలను అందించారు. సీబీఐ జడ్జి రఘురామ్ సమక్షంలో నాంపల్లి కోర్టుల బార్ అసోసియేషన్‌లో సీనియర్ న్యాయవాదులైన దిలీప్‌కుమార్ జైస్వాల్, గంగాధర్, సలీమ్ తదితరులను శాలువాలతో సన్మానించి మెమొంటోలను అందించారు. మాజీ ఎమ్మెల్సీ రాంచెందర్‌రావు మాట్లాడుతూ ఎన్నికైన కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా సేవచేయాలని కోరారు. మహిళా న్యాయవాదులచే ఏర్పాటు చేసిన సంగీత విభావరి ఆలరించింది. బార్ కౌన్సిల్ సభ్యులు జితేందర్‌రెడ్డి, బి.కొండారెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

## 'ధర్మనిధి' పురస్కారానికి యాదగిరి ఎంపిక

తెలుగు యూనివర్సిటీ, ఏప్రిల్ 17. తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ శ్రీధర్ రెడ్డి పేరుతో తెలంగాణ సారస్వత పరిషత్తు ఏటా ప్రదానం చేసే ధర్మనిధి సాహిత్య పురస్కారానికి ప్రముఖ పాత్రికేయుడు, రాజకీయ విశ్లేషకుడు పాశం యాదగిరి ఎంపికయ్యారు. శ్రీధర్ రెడ్డి సతీమణి డాక్టర్ బి. విజయలక్ష్మి పరిషత్తులో నెలకొల్పిన ఎండోమెంట్ నుంచి ఏటా ఈ పురస్కారం అందజేస్తున్నట్లు పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మే ఒకటో తేదీన సాయంత్రం ఐదున్నరకు పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో జరిగే సభలో పూర్వ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని పాశం యాదగిరికి పురస్కారం అందచేస్తారని ఆయన పేర్కొన్నారు. పురస్కారం కింద 25 వేల రూపాయల నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రంతో సత్కరిస్తారని తెలిపారు.

## ఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

గోల్నాకకు చెందిన వి. ఫనీంద్ర ఇటీవల ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందాడు. అతనికి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. లక్షా 50 వేల విలువగల చెక్కును గురువారం గోల్నాక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ బాధితులకు అండగా నిలుస్తోందని అన్నారు.

– గోల్నాక, ఏప్రిల్ 17

## సమస్యల పరిష్కారంలో పార్టీ నేతలు ముందుండాలి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను గురువారం బీఆర్ఎస్ నేత దూసరి శ్రీనివాస్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గోల్నాక డివిజన్ లోని అభివృద్ధి కార్యక్రమాలతో పాటు తాజా రాజకీయ పరిణామాలను దూసరి కేటీఆర్‌కు వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో బీఆర్ఎస్ నాయకులు మందుండాలని ఈ సందర్భంగా కేటీఆర్ సూచించారు.

– గోల్నాక, ఏప్రిల్ 17

## ముంపు సమస్య నివారణకు చర్యలు

ప్రేమ్‌నగర్‌లో నీటి పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్

గోల్నాక, ఏప్రిల్ 17: అంబర్ పేట డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ముంపు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు స్థానిక కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. ప్రేమ్‌నగర్ గ్రీన్‌ల్యాండ్ వద్ద కొత్తగా ఏర్పాటు చేస్తున్న వరద నీటి పైప్ లైన్ పనులను గురువారం ఆయన పరిశీలించారు. భవిష్యత్తులో వరద నీరు సజావుగా వెళ్లేందుకు పైప్ లైన్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు బస్తీవాసులు పాల్గొన్నారు.

## మ్యాన్‌హోల్‌ను బాగు చేయండి

అంబర్‌పేట, ఏప్రిల్ 17 : జీహెచ్ఎంసీ అధికారుల అలసత్వం.. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా బస్తీల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఒక్క రోజులో చేయాల్సిన పనిని నెలల తరబడి పెండింగ్‌లో పెడుతున్నారు. ఇలాం టి పరిస్థితి నల్లకుంట డివిజన్ నర్సింహబస్తీలో నెలకొంది. నర్సింహబస్తీ ఇంటి నంబర్.2-2-1125/82, మటన్ షాపు పక్క రోడ్డులో వరదనీటి నాలాపై ఉన్న మ్యాన్‌హోల్ పగిలిపోయింది. చుట్టుపక్కలున్న మరికొన్ని మ్యాన్‌హోళ్లు కూడా శిథిలావస్థకు చేరాయి. ఈ విషయాన్ని బస్తీవాసులు సం బంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. నెల రోజులకు ముందు ఈ బస్తీకి వచ్చిన జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది మిగతా మ్యాన్‌హోళ్లకు మరమ్మతులు నిర్వహించారు. వెళ్లిపోయారు. కానీ ఈ మ్యాన్‌హోల్‌కు ఎలాంటి మరమ్మతులు చేయలేదు. తవ్వి పాడైపోయిన వాటిని తొలగించి పైన బిళ్లను మాత్రం తీసుకొచ్చి పెట్టి పోయారు. కానీ ఎలాంటి మరమ్మతులు చేయలేదు. దీంతో చిన్నపిల్లలు సైకిల్ తొక్కుతూ వచ్చి ఈ మ్యాన్‌హోల్‌కు తాకి కిందపడిపోతున్నారని తెలిపారు. అన్ని మ్యాన్‌హోళ్లకు మరమ్మతులు నిర్వహించిన జీహెచ్ఎంసీ అధికారులు ఈ ఒక్క మ్యాన్‌హోల్‌ను ఎందుకు వదిలారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఈ మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు నిర్వహించాలని కోరుతున్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన సేవలందించడమే బీఎస్ఎన్ఎల్ లక్ష్యం

అంబర్ పేట, ఏప్రిల్ 17: వినియోగదారులకు నాణ్యమైన సేవలందించే లక్ష్యంతో బి.ఎస్.ఎన్.ఎల్ పనిచేస్తుందని సంస్థ పీజీఎం ఏరియా -1 ఆర్.పవన మూర్తి అన్నారు. బి. ఎస్. ఎన్. ఎల్. ఆధ్వర్యంలోబాగ్‌అంబర్ పేట్ సెంట్రల్ ఎక్సైజ్‌కాలనీలో గురువారం సర్వీసు క్యాంపును నిర్వహించారు. ఈ క్యాంపు ద్వారా వినియోగదారుల సమస్యలకు సత్వర పరిష్కారం చేయడం, సర్వీస్ క్వాలిటీ, మొబైల్ టారిఫ్ లను కస్టమర్లను వివరించి నూతనంగా చేర్చుకోవడం జరుగుతుందన్నారు. బి.ఎస్.ఎన్.ఎల్ కస్టమర్లకు మె రుగైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఇతర నెట్ వర్క్‌లతో పోలిస్తే ప్రస్తుతం బి. ఎస్. ఎన్. ఎల్. చౌకైన ధరలకు సేవలందిస్తూ. దూసుకెళుతుందన్నారు.ఎఫ్. టి. టి. హెచ్, హై స్పీడ్, సెక్యూర్ట్, సిమ్ లెస్ కనెక్టివిటీ అందిస్తున్నామన్నారు. డి.జి.ఎమ్.ఎమ్. నర్సింలు, ఎ.జి.ఎం.ఎస్. మురళీకృష్ణ , జి. రాములు, ఎన్. గోపాల్ రెడ్డి, సి. ఎ.ఓ. రత్న సదానంద్, ఎమ్. టి వి. జాహ్నవి, బి. ఎన్. ఎస్. ఎల్ అధికారులు పాల్గొన్నారు.

## రేపు బాగ్‌అంబర్‌పేట బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

అంబర్‌పేట, ఏప్రిల్ 17: బాగ్‌అంబర్‌పేట డివిజన్ బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం ఈ నెల 19వ తేదీ శనివారం నిర్వహిస్తున్నట్లు పార్టీ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్ తెలిపారు. ఉదయం 9 గంటలకు శివంరోడ్డులోని ధృవ ఎలైట్‌లో ఉంటుదని చెప్పారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డిలు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ నెల 27 వ తేదీన వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభ సన్నాహక సమావేశం పై ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు అందరు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

## పూడికతీత పనులను నాణ్యతగా చేపట్టాలి

అంబర్‌పేట, ఏప్రిల్ 17 : బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లో పూడికతీత పనులను సక్రమంగా చేయాలని కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి అన్నారు. డివిజన్‌లోని జం జం మసీదు వద్ద పూడికతీత పనులను ఆమె గురువారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి, బీఆర్ఎస్ నాయకుడు మిర్యాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి

పనులను పర్యవేక్షిస్తున్న జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్

అబిడ్స్, ఏప్రిల్ 17: వేసవికాలంలో నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జామ్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్ డిమాండ్ చేశారు. గౌలిగూడ ప్రాంతంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఆయన పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం రాకేశ్ జైస్వాల్ మాట్లాడుతూ మంచినీరు కలుషితం కాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, గౌలిగూడ ప్రాంతంలో కలుషిత నీటి సరఫరా జరుగుతుండడంతో స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన అధికారులతో చర్చించి పనులు జరిగేలా చర్యలు తీసుకున్నారు. దీంతో ప్రజలు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజలు కేసీఆర్ పాలననే కోరుకుంటున్నారు

అమీర్‌పేట్ బీఆర్ఎస్ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి

అమీర్‌పేట్, ఏప్రిల్ 17: తెలంగాణ సీఎంగా కేసీఆర్ ఉంటేనే బాగుంటుందని ప్రజలు కోరుకుంటున్నారని మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి అన్నారు. ప్రజల్లో బీఆర్ఎస్ పట్ల ఆదరణ చెక్కుచెదరలేదన్నారు. ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు అమీర్‌పేట్ బీఆర్ఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.హనుమంతరావు, మణికుమార్ నేతృత్వంలో డివిజన్ సర్వసభ్య సమావేశం గురువారం జరిగింది. శేషుకుమారి మాట్లాడుతూ దశాబ్దంగా సాఫీగా సాగిన పాలనతో బంగా రు దిశగా అడుగులు వేసిన తెలంగాణ, ఇప్పుడు ఆరాచక పాలనలో తిరోగమన దిశకు మళ్లింద న్నారు. ఎమ్మెల్యే తలసాని నేతృత్వంలో పార్టీ శ్రేణులు సభను విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అశోక్‌యాదవ్, దాడి ప్రవీణ్‌రెడ్డి, హరి సింగ్‌జాదవ్, ఉత్తమ్‌కుమార్‌తో పాటు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని వ్యక్తి మృతి

తెలుగుయూనివర్సిటీ, ఏప్రిల్ 17: గుర్తు తెలియని ఓ వ్యక్తి రైలు ఢీకొనడంతో మృతి చెందిన సంఘటన నాంపల్లి రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. సిఐ ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. బోరబండ-హైటెక్‌సిటీ రైల్వే స్టేషన్ మధ్య 8 గంటల సయమంలో పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతో సుమారు 35సం వత్సరాల వ్యక్తిని మృతి చెందినట్లు తెలిపారు. మృతుని శరీరంపై నలుపు రంగు టీషర్టు, ప్యాంటు ధరించి ఉన్నాడని, ఉస్మానియ దవఖాన మార్చరీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 040-23202238, 9848349544నంబర్‌లలో సంప్రదించాలని సూచించారు.

## స్పెషల్ రైల్లో దొంగతనం

కాచిగూడ, ఏప్రిల్ 17: కాచిగూడ స్పెషల్ రైల్లో ప్రయాణికుని ల్యాప్టాప్ గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారు కాచిగూడ రైల్వే సీఐ ఎల్లప్ప విరాల ప్రకారం బంజారాహిల్స్ ప్రాంతానికి చెందిన సర్వన్ రామ్ కుమారుడు గోపాల్ రామ్(31). కాచిగూడ స్పెషల్ రైలు కాచిగూడ కు వస్తుండగా మార్గమధ్య ముత్కేడ్ రైల్వే స్టేషన్ సమీపంలో గోపాల్ రామ్ బ్యాగ్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారు. అందు లో రూ.50 వేల విలువగల ల్యాప్టాప్, ఖరీదైన ఫోన్, చెక్ బుక్, ఆధార్ కార్డు, లైసెన్స్, విలువైన డాక్యుమెంట్ లు, విలువైన వస్తువులు ఉన్నట్లు తెలిపారు. గురువారం కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్లో బాధితుడు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం నాందేడ్ రైల్వే పోలీస్ స్టేషన్కు బదిలీ చేసినట్లు సీఐ తెలిపారు.

## ప్రధాని మోదీ కుట్ర పన్నారు

నాంపల్లి క్రిమినల్ కోర్టులు : ప్రధాని మోదీ కుట్రపూరితంగా సోసియా గాంధీ, రాహుల్‌గాంధీలపై చార్జ్‌షీట్ దాఖలు చేయించారని హైదరాబాద్ లీగల్‌సెల్ చైర్మెన్ కిషన్‌రాజ్ చౌహాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కార్యాలయాన్ని శుక్రవారం టీపీసీసీ లీగల్‌సెల్ న్యాయవాదులు ముట్టడించారు . ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తరపున ప్రధాని ఈడీ అధికారులచే దక్కన్ హెరాల్డ్ పత్రికపై తప్పుడు కేసులు బనాయించారని అన్నారు. రాజకీయంగా కాంగ్రెస్ పార్టీని అణగదొక్కాలనే ఉద్దేశంతో రాహుల్, సోనియాలపై కేసులు నమోదు చేయించారని ఎద్దేవా చేశారు. తక్షణం ఈడీ కేసును ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో దేశవ్యాప్తంగా న్యాయవాదుల ఆందోళనలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తిరుపతివర్మ, సభ్యులు పద్మావతి, వెంకన్నగౌడ్ ధర్నా చేపట్టారు.

## గ్రంథాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

నగర కేంద్ర గ్రంథాలయ కార్యదర్శి పద్మతో సమావేశమైన టీఎన్జీవో హైదరాబాద్ అధ్యక్షుడు విక్రమ్‌కుమార్, కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు

ఆబిడ్స్ ఏప్రిల్ 17: టీఎన్జీఓఎస్ యూనియన్ కేంద్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. ఎం. హుస్సేని ముజీబ్ సూచనల మేరకు టీఎన్జీఓఎస్ యూనియన్ హైదరాబాద్ అధ్యక్షుడు విక్రమ్ కుమార్, కార్యదర్శి కురాడి శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షుడు కె. ఆర్. రాజ్‌కుమార్ లు నగర కేంద్ర గ్రంథాలయ కార్యదర్శి పద్మతో సమావేశమై ఉద్యోగి పి. సుకేశ్ కుమార్ సమస్య మరియు ఇతర సమస్యల గురించి చర్చించారు. ఆమె సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పద్మజను సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ అధ్యక్షుడు విక్రమ్ కుమార్, కార్యదర్శి కురాడి శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షుడు కె.ఆర్. రాజ్‌కుమార్, యూనియన్ సెంట్రల్ స్పోర్ట్స్ కార్యదర్శి బొల్లిగిద్ద శంకర్, యూనియన్ హైదరాబాద్ పబ్లిక్ సెక్రటరీ వైదిక్ శాస్త్ర ముఖీద్, ఎగ్జిక్యూటివ్ సిటీ సెంట్రల్ లైబ్రరీ కార్యదర్శి వర ప్రసాద్, అసోసియేట్ అధ్యక్షుడు మహేందర్, సాహితీ, శ్రీదేవి, పెన్షన్ చెల్లింపు రాంరెడ్డి, శేఖర్, రమేశ్, రథన్, సాయి, సూర్య, శివ, ఎగ్జిక్యూటివ్ డిపార్ట్మెంట్ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ

జానపద గీతం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కిషోర్‌కుమార్ తదితరులు

వీంద్రభారతి, ఏప్రిల్ 17: కిషోర్‌కుమార్ ఏనుగు రచించిన ఈ పిల్ల అనే జానపద గీతం ప్రోమోను విడుదల చేశారు. ఈ మేరకు గురువారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఈ పాటకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ మాట్లాడుతూ.. ఈ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నిమిషాల వ్యవధిలో పాటలు సృష్టించడం సాధ్యమౌతుందని ఆయన చెప్పారు. సరైన పదబంధాలతో రచించిన పాటల ద్వారా భావాలను వ్యక్తీకరించే అవకాశం లభిస్తుందని చెప్పారు. వీడియో రూపంలో ఈ నెల 18న ఉదయం 8 గంటలకు యూట్యూబ్ చానల్ కిన్ని మ్యూజిక్ స్టూడియోస్ ద్వారా విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో హేమలత, సునీషారెడ్డి,ఏనుగు సంయుక్త నిర్మాణంలో రూపొందిన ఈ పిల్ల అనే ఈ పాటకి హర్ష నృత్యరీతులు సమకూర్చగా, చైతన్య దర్శకత్వం వహించారు. కెమెరా నీరజ్, ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహించగా, వంశీకృష్ణ, సరస్వతి చవాన్ నటించారు.

## రైలులో గంజాయి తరలింపు

రెలులో స్వాధీనం చేసుకున్న గంజాయి ప్యాకెట్లు

తెలుగు యూనివర్సిటీ, ఏప్రిల్ 17: గుర్తు తెలియని వ్యక్తులు రైలులో గంజాయి తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్న ఘటన నాంపల్లి రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ బి. ప్రవీణ్‌కుమార్ తెలిపిన ప్రకారం.. నాంపల్లి రైల్వే స్టేషన్‌కు చేరుకున్న కోణార్క్ ఎక్స్‌ప్రెస్ టాయిలెట్‌లో ఎరుపు రంగు సూట్ కేసును ప్రయాణికులు గుర్తించి సమాచారం అందించడంతో స్వాధీనం చేసుకుని తెరిచి చూడగా గంజాయి ప్యాకెట్లు ఉన్నట్లు తెలిపారు. గురువారం 12.30కు స్వాధీనం చేసుకున్న13 ప్యా కెట్లతో కూడిన సూట్‌కేసులో 12 కిలోల గంజాయి ఉందని దాని విలువ రూ. 6లక్షలు ఉంటుందని అన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థినిపై అసభ్యకర ప్రవర్తన.. ఆటో డ్రైవర్ రిమాండ్

కాచిగూడ, ఏప్రిల్ 17: విద్యార్థినిపై అసభ్యకరంగా ప్రవర్తించిన ఆటో డ్రైవర్‌ను కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కాచిగూడ ఇన్ స్పెక్టర్ తల్లోజు జ్యోత్స్న, అడ్మిన్ ఎస్సై డి. సుభాష్‌తో కలిసి తెలిపిన వివరాల ప్రకారం.. కాచిగూడ, లింగంపల్లికి చెందిన ఆంజనేయులు(46) ఆటో డ్రైవర్. సంవత్సర కాలంగా కాచిగూడలో ఉంటున్న 6వ తరగతి చదువుతున్న 13 ఏళ్ల బాలికను ఆంజనేయులు రోజు స్కూల్ కు తీసుకెళ్లి ఇంటికి తీసుకువస్తుంటాడు. విద్యార్థి పట్ల కొన్ని రోజులుగా ఆటో డ్రైవర్ అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్లు తెలిపారు. దీంతో విద్యార్థి ఈ విషయం తల్లిదండ్రులకు తెలిపింది. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న కాచిగూడ పోలీసులు ఆంజనేయులును గురువారం అరెస్ట్ చేసి, రిమాండ్ తరలించినట్లు తెలిపారు.

## మల్లేపల్లి లో పోషణ పక్షం కార్యక్రమం

మెహిదీపట్నం, ఏప్రిల్ 17 : నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లి అంగన్వాడీలో గురువారం పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా పోషణ జాతర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో సీడీపీఓ రేణుక పాల్గొని మహిళలకు పోషకాహార విలువను వివరించారు. సూపర్వైజర్లు రమ్య, సబియా, సంగీత, అంగన్వాడీ టీచర్లు ప్రీతి పాల్గొన్నారు

## ఓటర్ల సవరణ పై సమావేశం

ఓటర్ల సవరణపై జీహెచ్ఎంసీ సర్కిల్ 13 కార్యాలయంలో గురువారం రాజకీయ పార్టీల నాయకులతో డిప్యూటీ కమిషనర్, ఏఈఆర్ఓ శశికళ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నాయకులకు ఆమె పలు సూచనలు చేశారు. వారిచ్చిన పలు ఫిర్యాదులను స్వీకరించారు.

– మెహిదీపట్నం, ఏప్రిల్ 17

## యాదవ సంఘం అంబర్‌పేట అధ్యక్షునిగా భాస్కర్‌యాదవ్

భాస్కర్‌యాదవ్‌కు నియామక పత్రం అందజేస్తున్న బోయిని వెంకటేశ్‌యాదవ్

అంబర్‌పేట, ఏప్రిల్ 17: గ్రేటర్ హైదరాబాద్ యాదవ సంఘం అంబర్‌పేట నియోజకవర్గం అధ్యక్షుడిగా నల్లకుంటకు చెందిన ఎం.భాస్కర్‌యాదవ్ నియమితులయ